ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.10. 06.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ ప్రపంచ విద్యా కేంద్రంగా ఎదుగుతోందని, ఇతర దేశాల్లో కూడా తన ప్రభావాన్ని చూపుతోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.
2. ఆషాఢ మాసం బోనాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు కేటాయించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల 26న గోల్కొండలో మొదటి బోనం ప్రారంభం అవుతుందని చెప్పారు.
3. రాబోయే మూడున్నర ఏళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.
4. రాబోయే ఐదు రోజుల పాటు తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

--------------------

**ఐఐటీ-కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్**

భారత్ ప్రపంచ విద్యా కేంద్రంగా ఎదుగుతోందని, ఇతర దేశాల్లో కూడా తన ప్రభావాన్ని చూపుతోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. అంతర్జాతీయ యువ శాస్త్రవేత్తల సదస్సు, గ్లోబల్ యంగ్ అకాడమీ వార్షిక సర్వసభ్య సమావేశం హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT)లో ఈ ఉదయం ఘనంగా ప్రారంభమైంది. భారత్ లో తొలిసారి జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రారంభోత్సవ సెషన్ ను కేంద్ర మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి

పెద్ద విద్యా వ్యవస్థల్లో భారత్ ఒకటని అన్నారు. జాతీయ విద్యా విధానం 2020 ద్వారా మన విద్యా వ్యవస్థను మరింత సులభతరం చేస్తూ, ప్రపంచ దేశాలతో పోటీపడేలా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న విజ్ఞాన అభివృద్ధిలో దేశ యువత ముందుందని అన్నారు. భారత్ వేగంగా ప్రపంచ విద్యా కేంద్రంగా ఎదుగుతోందని, ఇతర దేశాల్లో కూడా తన ప్రభావాన్ని చూపుతోందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

**------------ బైట్ ధర్మేంద్ర ప్రధాన్ ---------**

**(పీటీసీ సంగారెడ్డి)**

-----------------------

బోనాలు- పొన్నం ప్రభాకర్

ఆషాఢ మాసం బోనాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతం లో వచ్చిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 26న గోల్కొండలో మొదటి బోనం ప్రారంభమవుతుందని, ఆ తర్వాత బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరుగుతాయని తెలిపారు. ఈ బోనాలకు ప్రభుత్వం ప్రాథమికంగా 20 కోట్ల రూపాయాలు కేటాయించిందన్నారు. దేవాలయాలకు ఇవ్వాల్సిన నగదును పండుగకు ముందే పూర్తి చేయాలని అధికారులను మంత్రి అదేశించారు. ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలన్నారు.

**(డెస్క్)**

------------------------------

**ఇందిరమ్మ ఇళ్లు-పొంగులేటి**

రానున్న మూడున్నర ఏళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస

రెడ్డి తెలిపారు. రాబోయే వారం, పది రోజుల్లో పైలట్ గ్రామాలలో గృహప్రవేశాలు కూడా జరగనున్నాయని వెల్లడించారు. 400 నుంచి 600 చదరపు అడుగులలోపు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకున్న వారందరికీ ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. నిన్న సాయంత్రం నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు.

**(పీటీసీ, నల్లగొండ)**

-------------------------

**Special Feature: 11 years Of Govt -07 0 2025 Evening**
**Theme 3 – Environmental Transformation**
*** PKG 2–Environmental Conservation & Development* 07 06 2025 Evening**
**Special Feature – 11 YEARS OF GOVT (T3P2)**

**NRT:**
సేవ, సుపరిపాలన, పెదల సంక్షేమం ధ్యేయంగా గత దశాబ్ద కాలంలో మన దేశంలో గొప్ప పరివర్తన వచ్చింది. కీలక రంగాల్లో గత 11 ఏళ్లుగా ప్రభుత్వం చేసిన కృషిపై ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాల శ్రేణిని ప్రసారం చేస్తోంది. ఈ రోజు పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధిపై ప్రత్యేక కథనం ... మీ కోసం.

**Voice cast:**

----------------------

**NRT:**
దేశ హరిత పరివర్తన ... ఒక విధాన చర్యకంటే ఎంతో ఎక్కువ. ఇదొక ప్రజా ఉద్యమం. భావి తరాలకు ఒక వాగ్దానం.

**Desk**

----------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**సీతక్క ట్రైబల్ కేఫ్**

నగరవాసులకు స్వచ్ఛమైన, రుచికరమైన గిరిజన ఆహారాన్ని అందించేందుకు హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ వద్ద గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన గిరిజన ఆహారశాల- 'ట్రైబల్ కేఫ్ ను మంత్రి సీతక్క ఈ రోజు ప్రారంభించారు. అక్కడే గిరిజన ఆలయాలను లాంఛనంగా ప్రారంభించారు. గిరిజనులు, అటవీ ప్రాంతాల్లో దొరికే ప్రత్యేకమైన చిరుధాన్యాలు, ఇతర పంటలు, సహజసిద్ధమైన అటవీ ఉత్పత్తులతో తయారుచేసిన చిరుతిళ్లు, వంటకాలను ప్రజలందరికీ పరిచయం చేయడమే దీని ప్రధాన ఉద్దేశమని అన్నారు.

**(పీఎస్)**

-----------------------

మావోయిస్టులు బంద్

మావోయిస్టు ల పిలుపుమేరకు భారత్ బంద్ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు.. కోటపల్లి,వేమనపల్లి మండలాల సరిహద్దు నుండి మహారాష్ట్ర కు వచ్చి వెళ్ళే వాహనాలను తనిఖీ చేపట్టగా,ప్రాణహిత తీర ప్రాంతా లలో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు..అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచా రం ఇవ్వాలని స్థానికులకు తెలిపారు.

**(పీటీసీ, మంచిర్యాల)**

---------------------

ప్రధానమంత్రి  కిసాన్  సమ్మాన్ సిరిసిల్ల

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకం ద్వారా వస్తున్న డబ్బులు పంట పెట్టుబడులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి మండలం, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు, పథకం లబ్దిదారు పెరుక  గంగరాజు తెలిపారు. ప్రధానమంత్రి  నరేంద్ర  మోదీ 11  ఏళ్ల  పాలన  చాలా బాగుందని, రైతులకు ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు.

**(బైట్  రైతు, పథకం లబ్దిదారు పెరుక గంగరాజు)**

పీటీసీ/రాజన్న సిరిసిల్ల

-------------------------

నల్లగొండ యోగ

అన్ని వర్గాల వారికి  యోగా చేరువ చేయాలనే  ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం యోగా మాసోత్స వాలు నిర్వహిస్తుందని నల్లగొండ జిల్లా ఆయుష్ విభాగం యోగా శిక్షకులు డాక్టర్ శివ తెలిపారు. ఈ  నెల 21న యోగా  దినోత్సవాన్ని  పురస్కరించుకొని  వివిధ  కార్యక్రమాలు చేపట్టామని  ఆయన ఆకాశవాణి కి తెలిపారు..

(బైట్..... శివ ఆయుష్ డిపార్ట్ మెంట్, యోగా ఇన్ స్ట్రక్టర్)

**(పీటీసీ, నల్లగొండ)**

---------------------------

వాతావరణం

రాబోయే ఐదు రోజుల పాటు రాష్ట్రంలో  పలుచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్  వాతావరణ కేంద్రం వెల్లడించింది.  ఈ రోజు, రేపు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ ,

నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, కురుస్తాయని పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

**(డెస్క్)**

------------------------

కిషన్ రెడ్డి-కాచీగూడ

రాష్ట్ర ప్రగతికి రైల్వే రంగం అందిస్తున్న తోడ్పాటు గణనీయంగా ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో MMTS రెండో దశ ప్రాజెక్టు, వరంగల్ సుమారు 700 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తన్న రైల్ వ్యాగన్ తయారీ యూనిట్ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి కీలక చోదకశక్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. హైదారాబాద్ కాచిగూడ రైల్వే స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అలంకరణ విద్యుత్ దీపాలను నిన్న రాత్రి ప్రారంభించారు. రూ. 2.23 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ విద్యుద్దీకరణ వ్యవస్థలో మొత్తం 785 లైట్లు అమర్చారు.

**(డెస్క్)**

------------------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

------------------------